## 2016 - 17 ఆర్థిక సంవత్సరం ఆదాయపు పన్ను గణన

ఆదాయపు పన్ను శ్లాబులు 2016-17 ఆర్థిక సంవత్సరానికి 2015-16 ఆర్థిక సంవత్సరం లాగే కొనసాగించారు ఎలాంటి పెంపును ప్రతిపాదించలేరు. ఆదాయపు పన్ను చట్టం (1961) ప్రకారం 2016-17 ఆర్థిక సంవత్సరం గణన లో తేది 01.04.2016 నుండి 31.03.2017 వరకు పొందిన జీతభత్యాలు ఆధాయముగా పరిగణించాలి అదే విదంగా సేవింగ్స్ మరియు మినహాయింపులు పొందే సొమ్ము ఈ కాలంలో చెల్లించినవి అయి ఉండాలి.

**Category : *Age below 60 Years***

| Slab | Tax |
|---|---|
| Upto 2,50,000 | Nil |
| 2,50,001-5,00,000 | 10% of amount by which taxable income exceeds Rs. 2,50,000/- |
| 5,00,001-10,00,000 | Rs. 25,000/- + 20% of the amount by which the taxable income exceeds Rs. 5,00,000/-. |
| above 10,00,000 | Rs. 125,000/- + 30% of the amount by which the taxable income exceeds Rs. 10,00,000/-. |

***Age 60Yrs and above - below 80Yrs (Senior Citizens)***

| | |
|---|---|
| **Upto 3,00,000** | Nil |
| **3,00,001-5,00,000** | 10% of amount by which the taxable income exceeds Rs. 3,00,000/-. |
| **5,00,001-10,00,000** | Rs. 20,000/- + 20% of the amount by which the taxable income exceeds Rs. 5,00,000/-. |
| **above 10,00,000** | Rs. 120,000/- + 30% of the amount by which the taxable income exceeds Rs. 10,00,000/-. |

**Age 80Yrs and above (Super Senior Citizens)**

| | |
|---|---|
| **Upto 5,00,000** | Nil |
| **5,00,001-10,00,000** | 20% of amount by which the taxable income exceeds Rs. 5,00,000/-. |
| **above 10,00,000** | Rs. 100,000/- + 30% of the amount by which the taxable income exceeds Rs. 10,00,000/-. |

**Section 87A ప్రకారం పన్ను చెల్లించాల్సిన ఆదాయము 5లక్షల లోపు ఉన్నవారికి చెల్లించాల్సిన టాక్స్ లో రూ. 5,000/- రిబేట్ కలదు.**

* చెల్లించాల్సిన ఆదాయపు పన్ను పైన 3% (2+1) ఎడ్యుకేషన్ సెస్ అదనంగా చెల్లించాలి.

***ఆదాయముగా పరిగణించబడే జీతబత్యములు:-***

**1)** Pay, DA, HRA, IR, CCA, అలవెన్సులు, మెడికల్ అలవెన్సులు, అదనపు ఇంక్రిమెంట్ అలవెన్స్, సరెండర్ లీవు జీతం, పి.అర్.సి బకాయిలు, స్టెప్ అప్ ఎరియర్స్, సెలవు కాలపు జీతం, మొ. నవి ఆదాయంగా పరిగనించబడును.

ఆదాయముగా పరిగనించబడని అంశములు :-

2) పదవి విరమణ తరువాత పొందే GPF/GIS/AP(TS)GLI లనుండి పొందే సొమ్ము మరియు నగదుగా మార్చుకున్న సంపాదిత సెలవులు, అర్ధజీతపు సెలవుల పై వచ్చిన సొమ్ము, LTC పై పొందిన ప్రయాణ భత్యం, మెడికల్ రియంబర్స్మెంట్ మరియు GPF, AP(TS)GLI లలో అప్పుగా పొందిన సొమ్ము ఆదాయంగా పరిగణించరాదు.

**3) HRA మినహాయింపు :**

Under Section 10(13A) ప్రకారం క్రింది మూడు అంశంలలో ఏది తక్కువయితే ఆ మొత్తము ఆదాయం నుండి మినహాయింపు పొందవచ్చును.

i) పొందిన ఇంటి అద్దె బత్యం మొత్తం

ii)ఇంటి అద్దెగా చెల్లించిన మొత్తం - 10% మూలవేతనం (రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరవు భత్యం పెన్షన్ కి పరిగణించరు కనుక డి. ఎ ను కలుపనవసరం లేదు)

iii) 40% వేతనం

ఇంటి అద్దె అలవెన్స్ (HRA) నెలకు 3,000/- (సంవత్సరానికి సరాసరి 36,000/-) కన్నఎక్కువ పొందుతున్నవారు మొత్తం HRA మినహాయింపు పొందాలంటే రశీదు DDO కు సమర్పించాలి. చెల్లిస్తున్న ఇంటి అద్దె 1లక్ష దాటిన పక్షంలో ఇంటి యజమాని PAN నంబర్ ఇవ్వాల్సి ఉంటుంది. స్వంత ఇంట్లో నివాసం ఉంటున్న వారికి HRA మినహాయింపు వర్తించదు.

**మినహాయింపులు :**

**1) ఇంటి ఋణం పై వడ్డీ (Section24):** ఇంటి ఋణం తో నిర్మించి స్వంతం గా ఉంటున్న వారికి ఋణం పై చెల్లిస్తున్న వడ్డీ పై 2లక్షల వరకు మినహాయింపు కలదు. ఒక వేళ ఇల్లు బార్య మరియు భర్త ఇద్దరు జాయింటుగా ఋణం పొంది ఉంటె ఇద్దరికీ సమానం గా విభజించి ఒక్కొక్కరు గరిష్టంగా 2లక్షల మినహాయింపు పొందవచ్చు. ఇంటి ఋణం తీసుకున్న ఇంట్లో స్వయంగా నివసించకుండా కిరాయకు ఇచ్చినట్లయితే ఇంటి ఋణం పై వడ్డీ పూర్తిగా మినహాయింపు కలదు, కాని వచ్చే కిరాయిని ఆదాయంగా చూపాలి.

**2) ఉన్నత చదువుల కోసం విద్యాఋణం పై వడ్డీ (80E)** : Self, Spouse, Children ఉన్నత చదువుల కోసం విద్యాఋణం పై 2016-17 ఆర్థిక సంవత్సరం లో చెల్లించిన వడ్డీ మినహాయింపు కలదు. ఈ మినహాయింపు గరిష్టం గా 7 సం. లు వర్తిస్తుంది.

**3)ఆదారపడిన వారు వికలాంగులయితే (80DD)** : ఆదాయపు పన్ను చెల్లించే వ్యక్తిపై ఆదరపడిన వాళ్ళలో వికలాంగులుంటె సెక్షన్ 80DD క్రింద మినహాయింపు కలదు. 80% కన్నా తక్కువగా వైకల్యం ఉంటె 75,000/- , 80% లేదా అంతకన్నా ఎక్కువ వైకల్యం ఉంటె 1,25,000/- మినహాయింపు కలదు. ఇందుకోసం సంబంధిత అధికారులు జారిచేసిన సర్టిఫికేట్ పొంది ఉండాలి.

ఆదాయపు పన్ను చెల్లించె వ్యక్తీ వికలాంగులయితే (80U) : ఉద్యోగి స్వయంగా వికలాంగులైన పక్షంలో 80% కంటే తక్కువ వైకల్యం ఉంటె 75,000/-, 80% లేదా అంతకన్నా ఎక్కువ వైకల్యం ఉంటె 1,25,000/- మినహాయింపు కలదు. వైకల్య ధ్రువీకరణ పత్రం సమర్పించాలి.

**4) అనారోగ్యానికి చికిత్సకు అయిన ఖర్చు (80DDB)** : ఉద్యోగి కాని తనమీద ఆధారపడిన వారు Cancer, Hemophilia, Talassemia, Neurological diseases మరియు Chronic renal Failure Hemophilia, Talassemia, Neurological diseases **మరియు** Chronic renal Failure **వంటివాటితో అనారోగ్యానికి గురయి చికిత్స కోసం చెల్లించిన సొమ్ములో** 60 **సంవత్సరాల లోపు వారికి** 40,000/-, 60 **సంవత్సరాలు లేదా పైబడిన వారికి** 80,000/- **మినహాయింపు కలదు. దీనికోసం ఫారం** 10-I **లో సంభందిత స్పెషలిస్ట్ డాక్టర్ చే ఖర్చుల వివరాలు సమర్పించాలి. కాని ఈ సెక్షన్ కింద మినహాయింపు చేసె అవకాశం** DDO **లకు లేదు.**

**5)చందాలు (80G)** : PM, CM **రిలీఫ్ ఫండ్ వంటి** 100% **మినహాయింపు గలవాటికి ఇచ్చే చందాలు మినహా** , 80G **క్రిందకు వచ్చే** 50%/30% **మినహాయింపులోకి వచ్చే ఏ ఇతర చందాలు** DDO **లు అనుమతించరాదు.**

* Note : సెక్షన్ 80DDB **మరియు** 80G **కింద మినహాయింపు చేసె అవకాశం** DDO **లకు లేదు. కాని ముందుగా** February **జీతం తో టాక్స్ చెల్లించి, అధికముగా చెల్లించిన మొత్తాన్ని**31 **జులై** 2016 **లోపు** Income Tax Department **వారికి** SAHAJ **ఫారంలో సమర్పించిన తిరిగి చెల్లిస్తారని ఐ.టి. డిపార్ట్మెంట్ వారు గత సంవత్సరం** DTA/DTO **లకు సర్క్యులర్ రూపంలో ఆదేశాలు ఇచ్చినారు** (vide E.No TDS/clarification/1011 Dt. 15/12/2011 of Addl. Commissioner IT Dept. Hyderabad) **తిరిగి పొందవచ్చు.**

**6)** మెడికల్ ఇన్సురెన్స్ **(80D)** : **ఉద్యోగి తన కుటుంబం కోసం మరియు** పేరెంట్స్ **కోసం చెల్లించిన** మెడికల్ **ఇన్సూరెన్స్ వేరు వేరుగా మినహాయింపు పొందవచ్చు. ఉద్యోగి తన కుటుంబం కోసం చెల్లించిన సొమ్ముకాని గరిష్టంగా** 25,000/- **లు, ఉద్యోగి** పేరెంట్స్ **కి** మెడికల్ **ఇన్సూరెన్స్ కోసం చెల్లించిన ప్రీమియం కాని గరిష్టంగా** 25,000/- పేరెంట్స్ **లో ఒక్కరు సీనియర్ సిటిజెన్ అయినా ప్రీమియం కాని గరిష్టంగా** 30,000/- **మినహాయింపు పొందవచ్చు. ఉద్యోగి కాని కుటుంబం కోసం కాని** పేరెంట్స్ **కోసం కాని** హెల్త్ **చెకప్ కోసం సొమ్ము ఉపయోగిస్తే ఈ సెక్షన్ కింద గరిష్టం గా** 5,000/- **మినహాయింపు కలదు కన్వేయన్స్ అలవెన్స్ కి పూర్తిమినహాయింపు. వృత్తి పన్ను కు కూడా పూర్తిగా మినహాయింపు కలదు.**

**పొదుపు పథకాల పై మదుపు రూ. 1.5 లక్ష :**

**వివిధ పొదుపు పతకాలలో సేవింగ్స్** (80C) : GPF, ZPGPF, APGLI, GIS, LIC, PLI, National Saving Certificates, Public Provident Fund, Sukanya Samruddhi Yojana, ELSS, ULIPS **మొదలయిన పతకాలలో చేసిన సేవింగ్స్, తన, స్పౌస్ ఉన్నత చదువుకోసం, ఇద్దరు పిల్లల వరకు ప్రీ స్కూల్ నుండి ఉన్నత చదువుల వరకు చెల్లించిన ఫీజు, ఇంటి ఋణం పై చెల్లించిన అసలు** (Principle), **ఇంటిని ఈ ఆర్ధిక సంవత్సరం లో కొన్న వారికి రిజిస్ట్రేషన్ కోసం చెల్లించిన స్టాంప్ డ్యూటీ రూ.** 1.5 **లక్ష వరకు మినహాయింపు కలదు.**

**1) Annuity సేవింగ్స్ పథకం లో సేవింగ్ (80 CCC)** : LIC **లేదా ఇతర ఇన్సూరెన్స్ ప్రొవైడర్ ల ద్వారా తీసుకున్న అన్యుటి స్కీంల కోసం చెల్లించిన ప్రీమియం.**

**2)CPS deduction (80CCD)** : **కొత్త పెన్షన్ పై నియామకం అయిన ఉద్యోగులు ప్రతినెల తమ జీతం నుండి** 10% **చెల్లిస్తున్న** CPS deduction 80CCD(1) **ప్రకారం** 1**లక్ష వరకు మినహాయింపు కలదు . ప్రభుత్వం ఉద్యోగి ప్రాన్ ఖాతా లో జమ చేస్తున్న** 10% CPS **మ్యాచింగ్ గ్రాంట్ ని** 80CCD(2) **ప్రకారం జమయిన మొత్తాన్ని రూ.** 1.5 **లక్షలకు అదనం గా మినహాయింపు కలదు.** 80CCD(1B) **తో** 50,000/- **అదనపు మినహాయింపు అవకాశం కల్పించారు ఈ సదుపాయం ఏప్రిల్** 2016 **నుండి అందుబాటులోకి వస్తుంది.** * 80C, 80CCC, 80CCD **ల పొదుపు ల పైన మొత్తముగా** 1.5 **లక్షలు ఉంటుంది.**

**3) అదనపు మినహాయింపు పొదుపు పథకం RGESS (80CCG)** : Rajiv Gandhi Equity Saving Scheme **ద్వారా** 1.5 **లక్షలకి అదనముగా మినాయింపు ఇస్తుంది. వార్షిక ఆదాయము** 10 **లక్షలలోపు ఉన్న వారు గరిష్టంగా** 50,000/- **వరకు పొదుపు చెయవచ్చు. పొదుపు చేసిన సొమ్ములో సగం** (50%) **ను మినహాయిస్తారు అంటె గరిష్ట మినహాయింపు** 25,000/- **వరకు పొందొచ్చు.**

**4)** సేవింగ్స్ **ఖాతా పైన పొందిన వడ్డీ మినహాయింపు (80TTA)** : **సేవింగ్స్ ఖాతా లో జమయిన వడ్డీ ని ఆదాయం గా చూపిన దాంట్లో నుండి వడ్డీని గరిష్టం గా** 10,000/- **వరకు** 80TTA **ప్రకారం రూ.** 1.5 **లక్ష సేవింగ్స్ పై అదనముగా** 10,000/- **వరకు మినహాయింపు అవకాశం ఉంది.**

* Note : DDO **లు ఫిబ్రవరి మాసం జీతం బిల్ పొందే సమయములో** Form-16 **లు సమర్పిస్తు డిడక్ట్ చేసిన ఇన్కమ్ టాక్స్** TAN **నెంబర్ తో జమ అవుతుంది, దీనికి సంబంధించిన బిన్ నంబర్స్** STO/ Online **లో** TAN **నెంబర్ ద్వారా తీసుకుని ఉద్యోగి వారిగా** CA **తో ఇ-పిల్లింగ్ ద్వారా** TDS **వివరాలు వివరాలు** 31 **జులై**,2016 **లోపు ఆన్లైన్ చేయించాలి, ఇలా చేయని వారికి** Income Tax Department **వారు ఫైన్ వేసే అవకాశం ఉంది.**

**ఆదాయపు పన్ను కు సంబందించి ఏయే ఫారములు సమర్పించాలి?**

**జనవరి, ఫిబ్రవరి మాసములలో కాలికులేషన్ షీట్ తో సహా** Form-16 **పూర్తిచేసి** DDO**లకు ఇవ్వాలి. ప్రతి ఉద్యోగి ఆదాయపు పన్ను పరిదిలోకి రాకపోయినా** "PAN" **కార్డ్ విధిగా పొందాలి. దీనికొరకు దగ్గరలోని** CA **ని సంప్రదించండి. నికర ఆదాయము రూ.** 5**లక్షల కంటె ఉన్న వారు, బ్యాంక్, పోస్టాఫీసులలో** 10,000/- **ల కంటే ఎక్కువ ఆదాయము కల ఉద్యోగులు మరియు ఒక ఎంప్లాయర్ కంటే ఎక్కువ ఎంప్లాయర్స్ వద్ద జీతం పొందువారు** "SAHAJ" **ఫారములలో రిటర్న్ లను** 31**జులై** , 2016 **లోపు** Income Tax Department **వారికి సమర్పించాలి.**

**ఆదాయపు పన్ను ను ఎట్లా చెల్లించవచ్చు?**

ఆదాయపు పన్ను ను శ్లాబులకనుగుణముగా తాత్కాలికంగా మదింపు చేసుకున్నాచో సుమారుగా చెల్లించవలసిన ఆదాయపు పన్ను తెలియును. ఈ మొత్తమును ప్రతినెలలో కొంత చొప్పున ఉద్యోగి ప్రణాళిక బద్దంగా ఆన్లైన్ జీతాల బిల్లులో మినహాయించుకోన్నచో పిబ్రవరి మాసంలలో అధిక భారము పడకుండా ఉండును. ప్రతినెల DDO నుండి ఐ.టి. మినహాయించి షెడ్యుల్ ను (టోకెన్ నం. తేది తో సహా) తీసుకుని

భద్రపరచుకోవాలి. పిబ్రవరి నెలలో ఆదాయపు పన్ను Form-16 ప్రకారము మదింపు చేసుకుని అధికముగా చెల్లించవలసినది ఏమైనా ఉంటె పిబ్రవరి 2017 నెలలో మినహాయించుకోవచ్చు. షెడ్యుల్ లో PAN తప్పనిసరిగా పొందుపరచాలి.